## భక్తి శ్రద్ధలతో పోతురాజు బోనాలు



**కేశంపేట ఆగస్టు 18 ప్రభాతవార్త**

కేశంపేట మండల పరిధిలోని లింగంధన గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన పోతురాజు బోనాలను గ్రామానికి చెందిన గౌడ కులస్తులు భక్తిశ్రద్ధలతో పోతురాజుకు బోనాన్ని సమర్పించి ముక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ గౌడ్ తో పాటు గ్రామానికి చెందిన గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## సాగుకు అవసరమయ్యేంత యూరియాను రైతులకు అందజేయాలి

**-వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**




వీడియో కాన్ఫరెన్సును వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఇతర అధికారులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 18, ప్రభాతవార్త :**

వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియాను రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామకృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరె న్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి అదనపు కలెక్టర్ సుదీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు ది నుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడంతో మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాల ౦ కలెక్టర్‌లు ప్రతిరోజు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్‌ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా, శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాల ౦ ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు ల ౦ ఆకస్మిక తనిఖీ చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరె న్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో ఆగష్టు నెలకు సంబంధించి 11,200 మెట్రిక్ ట న్నుల యూరియా ఉందని, ఇప్పటివరకు 4250 మెట్రిక్ ట న్నుల యూరియా విక్రయించడం జరిగిందని, వరి నాట్లు వేసే దశలో ఉందని వివరించారు. ఈ నెల చివరి నాటికి రైతులకు మొదటి దఫా యూరియ అందుబాటులో ఉందని, జిల్లాలో టాస్క్ పోర్సు బృందాల ౦ ఏర్పాటు చేస్తామని, నానో యూరియ వాడకం పై రైతులకు అవగాహనా కలిపిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరె న్సు లో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, వ్యవసాయ అధికారి రాజా రత్నం, జనరల్ మేనేజర్ మహేశ్వర్, మార్కెటింగ్ అధికారి సారంగా పాణి సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

**దుద్యాల్, ఆగష్టు 18, ప్రభాతవార్త:**




సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న గౌడ సంఘం నాయకులు

మండల పరిధిలోని చిల్ముల్ మైల్వార్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు జరుపుకున్నారు. సబ్బండ కులాలు, గ్రామ పెద్దలు, గీత కార్మికు లు స్వచ్ఛందంగా వచ్చి విప్లవ వీరుడికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ శూన్యం నుంచి సునామీ సృష్టించి బహుజ నుల ౦ ఏకం చేసి గెరిల్లా యుద్ధ వ్యూహంతో దాదాపు 20 కోటల ౦ జయించి, అంతిమంగా గోల్కొండ కోట ను జయించి యావత్ గోల్కొండ రాజ్యాన్ని దాదాపు 7 నెలలు పాలించాడు అని కొనియాడారు. పాపన్న పాలనలో ప్రజలకు ఎలాంటి శిస్తులు వసూలు చేయకుండా ఒక ఆదర్శ పాలన జరుపుతూ సామాజిక న్యాయం, సమ న్యాయం, సంక్షేమం ఆనాడే అందించిన ధీరుడు అని కీర్తించారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు 12 మందితో ప్రారంభం అయిన ఆయన సైన్యం 12 వేల మందికి ఎదిగి ఆనాడు బహుజన రాజ్యం అనే ఆదర్శ రాజ్యాన్ని స్థాపించి ప్రభంజనం సృష్టించిన ధీశాలి అని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం ఈ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ పై విగ్రహ స్థాపన చేయుటకు శంకుస్థాపన చేయడం తెలిసి గ్రామ ప్రజలు హర్షించారు.



పైకప్పులు పెచ్చులూడిన రెవెన్యూ కార్యాలయం దృశ్యాలు.

# క్షణ క్షణం భయం...భయం..

- బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది
- పట్టించుకోని పై అధికారులు
- పురాతన కార్యాలయంలోనే విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది




**మహేశ్వరం, ఆగస్టు 18 ప్రభాతవార్త :**

మహేశ్వరం నియోజకవర్గంలో గత 40 సంవత్సరాల క్రితం నిర్మించిన రెవెన్యూ కార్యాలయం పూర్తిగా కూలడానికి సిద్ధంగా మారింది. ఈ కార్యాలయానికి నూతనంగా భవనం నిర్మించాలని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపాదనలు తయారు చేసినప్పటికి వాటిని పూర్తిగా అమలు చేసే దిశలో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అదికారంలోకి రావడం బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వాటి సంవత్సరాలు పూర్తయినప్పటికి కొత్తగా రెవెన్యూ కార్యాలయాన్ని నిర్మించడంలో తగిన చర్యలు చేపట్టకపోవడం వల్ల కార్యాలయం నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడం జరిగింది. రెవెన్యూ కార్యాలయాన్ని నిర్మించడానికి గత కొన్ని సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక వ్యాపారవేత్త మహేశ్వరంలో రెవెన్యూ కార్యాలయ భవనం నిర్మించడానికి నిధులు అందించినప్పటికి ఆ భవనం సంపూర్తిగానే మిగిలిపోయింది. మహేశ్వరం రెవెన్యూ కార్యాలయం భవనాన్ని నిర్మించడానికి స్థానికంగా ప్రజాప్రతినిధులు గాని, వివిధ రాజకీయ పార్టీల నాయకులు గతంలో పెద్దగా శ్రద్ధ కనబరచకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా మారింది. ఇంకా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 మాసాలు పూర్తవుతున్న ఈ భవనం నిర్మాణాన్ని పూర్తి చేయడానికి నిర్మాణ దాతలు మధ్యలోనే నిలిపివేయడం ఈ విషయంపై స్థానిక మాజీ శాసన సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ నాయకులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి నూతనంగా మహేశ్వరంలో నిర్మిస్తున్న రెవెన్యూ కార్యాలయం భవనం దాతలతో మాట్లాడారు. ఈ భవనాన్ని సత్వరమే పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఇది ఇలా ఉండగా ఇక పురాతన భవనంలో విధలు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసం రిజిస్ట్రేషన్‌ల కోసం నితనయం ఈ పురాతన కార్యాలయంలో మహేశ్వరం మండలంతో పాటు ఆయా గ్రామాల నుంచి వందలాదిమంది రైతులు సామాన్య ప్రజలు వివిధ రకాల దృవపత్రాల కోసం తండోపతండాలుగా కార్యాలయానికి విచ్చేస్తున్నారు. బారీ వర్షాల పట్ల ఈ పురాతన భవనం పూర్తిగా పగుళ్లతో పాటు ఆయా గదుల్లో వర్షం నీరుతో వరదతో గదులన్నీ అద్వానంగా మారుతున్నాయి. ఈ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కూడా ఈ భవనంలో తాము ఉంటున్నప్పటికి ఏదైనా భారీ వర్షాల వల్ల ప్రమాదం సంభవిస్తుందేమో అన్న భయం ఉందన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మార్వోలు, ప్రస్తుతం పనిచేస్తున్న ఎమ్మార్వోలు ప్రస్తుతం పనిచేస్తున్న ఎమ్మార్వో కొత్త భవనం నిర్మాణం కోసం తక్షణమే చర్యలు చేపడితే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. 40 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ పురాతన భవనానికి గతంలో తాత్కాలిక మరమ్మతులు చేసినప్పటికి పెద్దగా సత్ఫలితాలు లేకపోవడం పురాతన భవనం గోడలు సీలింగ్ ఎక్కడికక్కడ పగుళ్ల రావడం, స్లాబు సిమెంట్ పెచ్చులు ఎక్కడికక్కడ ఊడిపోవడం గోడల పగుళ్ల రావడంతో తరుచుగా ఈ భవనంలోకి పాములు కూడా వచ్చిన సంఘటనలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి రెవెన్యూ శాఖకు లక్షలాది రూపాయల ఆదాయం వస్తున్న పై స్థాయి అధికారులు గాని క్రింది స్థాయిలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు కొత్త భవనం నిర్మాణం పనులను ఎందుకు పర్యవేక్షించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## 4.9 కిలోల గంజాయి స్వాధీనం..నిందితుడి రిమాండ్

**ఘట్‌కేసర్ రూరల్, ఆగష్టు 18, ప్రభాతవార్త:**



గంజాయి నిందితుడిని చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు

నిషేధిత గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జె.రవి తెలిపారు. పోచారం మున్సిపల్ నారపల్లిలోని ఎక్సైజ్ కార్యాలయంలో సోమవారం గంజాయి నిందితుడిని, సీజ్ చేసిన గంజాయి, బైక్‌ల వివరాలను తెలియజేశారు. మల్కాజ్‌గిరి డిపిఈఓ ఆదేశాల మేరకు ఏఈఎస్ పర్యవేక్షణలో ఘట్‌కేసర్ ఎక్సైజ్ అధికారుల బృందం చర్లపల్లి రైల్వేస్టేషన్ సమీపంలోని చర్లపల్లి-చెంగిచర్ల రోడ్డులో రూట్ వాచ్ నిర్వహించింది. అటుగా వెళ్తున్న ఓబైక్‌ను ఆపి తనిఖీ చేయగా పెట్రోల్ ట్యాక్‌పై బ్యాగులో గంజాయి తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మోటార్ సైకిల్ (టిఎస్07జెఎం-8639) నడుపుతున్న కిషోర్‌మల్లిక్ పట్టుకోగా వెనుక కూర్చున్న మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ సంఘటన స్థలం నుంచి పారిపోయాడు. బైక్ బ్యాగులో రెండు టేప్ చుట్టిన గోధుమరంగు కట్టలు ఉండటంతో పరిశీలించగా దుర్వాసన రాగా ఆకులు, పువ్వులు, గింజలు ఉండటంతో డ్రై గంజాయిగా పోలీసులు నిర్ధారించారు. ఎం1 సంచిలో 1.890 కిలోల గంజాయి, ఎం2 సంచిలో 3.010 కిలోలు కాగా మొత్తం 4.900 గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు కిషోర్ మల్లిక్ (31), ఒడిశా రాష్ట్రం, మల్కన్‌గిరి జిల్లా మరీవాడకు చెందిన వాడు కాగా పరారైన నిందితుడు మొహమ్మద్ అబ్దుల్‌ముజీబ్ (27) హైదరాబాద్ మలాలి ఎంజినగర్‌లో ఉంటాడని తెలిపారు. కిషోర్ మల్లిక్ ఒడిశా రాష్ట్రం నుంచి డ్రైగంజాయిని కొనుగోలు చేసి బస్సులో హైదరాబాద్‌కు రవాణా చేసిన తర్వాత మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్‌కు కిలో రూ.7 వేలు చొప్పున సరఫరా చేస్తున్నాడని, గత సంవత్సర కాలంలో 3 నుంచి 5 సార్లు ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తీసుకువచ్చినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. పరారైన నిందితుడు మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్‌పై గతంలో ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన కేసులో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు. నిందితుల నుంచి 4.900 కిలోల గంజాయి, హిరో నెక్సస్ బైక్, వివో గోల్డెన్ కలర్ మొబైల్‌ఫోన్‌లను పంచనామా చేసి సీజ్ చేశామని, నిందితుడు కిషోర్ మల్లిక్‌ను సోమవారం న్యాయస్థానం ఎదుట హాజరు పరచి జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ పీఈఎస్ ఎస్‌హెచ్‌ఓ రవి తెలియజేశారు. పరారైన మరో నిందితుడు మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ కోసం గాలిపు జరుపుతున్నామని ఆయన పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



**వికారాబాద్, ఆగష్టు 18, ప్రభాతవార్త :** విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందిన సంఘటన వికారాబాద్ మున్సిపల్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు గుడుపల్లి గ్రామానికి చెందిన నస్కంటి శివ కుమార్ ఎద్దు ఆదివారం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. ఎద్దు విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని తెలిపారు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడినని, ఎద్దు మృతి చెందడంతో ఏమి చేయాలో పాలుపోవడం లేదని రైతు శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులు స్పంధించి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## టీచర్స్‌కాలనీ సమస్యలపై కమిషనర్‌కి వినతి



మున్సిపాలిటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీచర్స్‌కాలనీవాసులు

**ఆమనగల్లు, ఆగస్టు18, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటి7 వార్డు పరిధిలోని టీచర్స్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కాలనీవాసులు మున్సిపాలిటీ కమిషనర్ శంకర్‌నాయక్‌కు కోరారు. స్థానిక తాజామాజీ కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణతో కలిసి కాలనీవాసులు సోమవారం కమిషనర్ కార్యాలయంలో అధికారిని కలుసుకుని సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టీచర్స్‌కాలనీలో సిసిరోడ్లు, అంతర్గత మురుగుకాల్వలు, మంచినీటి సరఫరా, రోడ్ల సమస్యలు, పందుల సంచారం, దోమల బెడద వేధిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితం ఏర్పాటయిన కాలనీని మున్సిపాలిటీ విస్మరిస్తుండడంతో అభివృద్ధిలో వెనుకబడిపోయి, ప్రజాసమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. కాలనీలో ప్రధాన సమస్యలు పరిష్కరించడంతోపాటు మౌళిక వసతులు కల్పించాలని వారు కమిషనర్ శంకర్‌నాయక్‌కు విన్నవించారు. కార్యక్రమంలో కాలనీవాసులు పోలోజు బ్రహ్మచారి, రామస్వామి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ధర్మనాయక్, డాక్టర్ వెంకటేశ్, గుజ్జరి శ్రీనివాస్, తోటనందు, విజయ్‌నాయక్, పద్మ, శ్రీనుచారి, ఆదిరాంనాయక్ ఉన్నారు.

### నేడు భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సమన్వయ సమావేశం

**ఘట్‌కేసర్, ఆగష్టు 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో మంగళవారం భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సమన్వయ సమావేశం నిర్వహిస్తున్నట్లు సమితి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ గుండ్ల రామతీర్థ తెలిపారు. సోమవారం నెరెడ్‌మెట్‌లోని రాచకొండ సీపీ కార్యాలయంలో పోలీసు అధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి నిర్వహకులతో జరిగిన సమన్వయ సమావేశంలో ఘట్‌కేసర్ మండలం నుంచి సభ్యులు పాల్గొన్నారు. సమితి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ గుండ్ల రామతీర్థ ఆధ్వర్యంలో అంకం శ్యామ్‌కారణ్, కంట్లం చెన్నప్ప, రాచకట్ల శ్రీశైలం, కళ్లెం రవికాంత్‌రెడ్డిలు సమావేశ నిర్వహణపై చర్చించి వచ్చారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్ పంక్షన్‌హాలులో మంగళవారం సాయంత్రం 6 గంటలకు భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ్ సమితి సమన్వయ సమావేశం వినాయక మండపాల నిర్వహకులు, పోలీసుశాఖతో జరుగుతుందని తెలిపారు. ఈసమావేశానికి భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ్ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.శశధర్, కార్యదర్శి ఎన్.బుచ్చిరెడ్డి, ఘట్‌కేసర్, పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్లు ఎం.బాలస్వామి, బి.రాజువర్మ, మున్సిపల్ కమిషనర్లు పంజాల రాజేశ్‌గౌడ్, కె.వీరారెడ్డిలు హాజరవుతారని, గణేశ్ మండపాల నిర్వహకులు పాల్గొనాలని రామతీర్థ కోరారు.

## చెరువులు,కుంటలకు జలకళ



లక్ష్మాపూర్ పెద్ద చెరువు అలుగులు వెళుతున్న దృశ్యం

### -పలు గ్రామాల రాకపోకలకు అంతరాయం



ఉద్దెమర్రి వాగు బ్రిడ్జి వద్ద భారీ వర్షాలతో నీరు రోడుప్పై నుంచి వెళ్తూ ఉండటంతో రాకపోకలు నిలిచిపోయిన దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 18, ప్రభాతవార్త**

భారీ వర్షాలతో శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల పలు చెరువులు, కుంటలు నిండి అలుగులు వెళ్లటం పలు చోట్ల వాగులు పారుతూ పలు గ్రామాల్లో రాకపోకలు కూడ నిలిచిపోయాయి. ఆదివారం రాత్రి భారీ వర్షం కురవటంతో పలు గ్రామాల్లో జలకళ ఏర్పడటంతో పాటు పలు గ్రామాల చెరువుల్లోకి వాగుల్లోకి, కుంటల్లోకి నీరు చేరి జలకళ ఏర్పడింది. భారీ వర్షాలతో లక్ష్మాపూర్ పెద్ద చెరువు నిండి అలుగు లు వెళుతుంది. ఇక శామీర్‌పేట పెద్ద చెరువులోకి కూడ భారీ వర్షాలతో కొత్తనీరు చేరి నీటిమట్టం పెరుగుతూ ఉంది. అదే విధంగా ఉద్దెమర్రి వాగు బ్రిడ్జి వద్ద రోడ్డుపై నుంచి నీరు వెళ్త వాహనాల రాకపోకలు కొన్ని గంటల పాటు నిలిచిపోయాయి. అదే విధంగా అనంతారం-నారాయణపూర్ గ్రామాల మద్య అనంతారం గ్రామం వద్ద కుంట చెరువు నిండి అలుగుల వెళ్తూ భారీ వర్షంపు నీరు వెళ్లటంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కొల్తూర్-పోతారం గ్రామాల మధ్య గల కల్వర్లు వద్ద పంట పొలాల వద్ద భారీ వర్షాలతో కొత్తనీరు చేరి మెయిన్‌రొడ్డున రాకపోకలు నిలిచిపోయి అంత రాయం ఏర్పడినట్లు తెలిపారు. మరి కొన్ని చెరువు, కుంటలు నిండి అలుగులు వెళుతుండటంతో పాటు పలు గ్రామాల్లో భారీ వర్షాలతో నీరు చేరి పంటలు కూడ నష్టం వాటిల్లినట్లు పలువురు వాపోయారు. శామీర్‌పేట పెద్ద చెరువు వాగు ద్వారా అలియాబాద్ వాగు కూడ భారీగ కొత్తనీరు చేరి పారటంతో కొంత వరకు కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇటీవలు కురుస్తున్న వర్షాలతో పాటు ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో జలకకళ ఏర్పడింది. ఇక మరి కొన్ని చెరువుల్లోకి కూడ భారీగ కొత్తనీరు వర్షాలతో చేరుతుంది. భారీవర్షం వల్ల పలు గ్రామాల్లో విద్యుత్ సమస్య ఏర్పడి సరఫరాకు అంతరాయం కల్గినట్లు పలువురు పేర్కొన్నారు. ఇక గ్రామాలు అన్ని కూడ భారీ వర్షాలతో జలకళ ఏర్పడిందని చెప్పవచ్చు.

## భారీ వర్షానికి నీట మునిగిన పంటలు



రాజాపూర్‌లో పత్తి పంటలో వరద నీరు నిలిచిన దృశ్యం

**ధారూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త:**

వికారాబాద్ జిల్లా ధారూర్ మండల వ్యాప్తంగా వర్షం దంచికొట్టింది. భారీ వర్షానికి కోటపల్లి ప్రాజెక్టు ,వాగులు, చెరువులు ఉప్పొంగి ప్రవహించాయి. దీంతో ధారూర్ నుండి నాగసమందర్ , అల్లాపూర్ తదితర గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పలుచోట్ల రోడ్లు ధ్వంసం అయ్యాయి. వాగులు చెరువులు ప్రవహించడంతో పత్తి ,వరి పంటలు దెబ్బతిన్నాయి. మండల పరిధిలోని నాగారం,అంతరం,గురుదోట్ల, కుమ్మరి పల్లి, మోమిన్ కుర్ద్, మోమిన్ కలాన్, తో పాటు పలు గ్రామాల్లో సుమారు వందల ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## కేంద్ర గణాంక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సర్వే

**మెదక్ టౌన్, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గణాంక కార్యాలయం కరీంనగర్ బృందం మెదక్ పట్టణంలో సోమవారం సర్వే నిర్వహించారు. ఈ సర్వే ముఖ్య ఉద్దేశం వ్యవసాయేతర రంగంలోని చిన్న వ్యాపారాల ఆర్థిక పరిస్థితిని వాటి పనితీరును తెలుసుకోవడం అసంఘటిత సేవా రంగం, అసంఘటిత భవన నిర్మాణాలపై అయ్యే ఖర్చులు, ఆదాయము, వ్యయాలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ గణాంక శాఖ కార్యాలయం హెడ్ ఆఫ్ ఆఫీస్ కార్యాలయ అధిపతి గోవర్ధన శ్రీనివాసరావు, గుర్రం శ్రీనివాస్‌గౌడ్, ఆరే లక్ష్మీనారాయణ, మెదక్ మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, టిపివో భూపతి మున్సిపల్ మేనేజర్ భవాని, మున్సిపల్ వార్డు ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

### -ఎస్ఐలు వినయ్‌కుమార్, నరేష్

**జహీరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

జహీరాబాద్ పట్టణంతో పాటు కోహీర్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించుకునే వినాయక మండపాలకు నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె. వినయ్‌కుమార్, కోహీర్ ఎస్ఐ నరేష్‌లు వేరు వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రతిష్ఠించుకునే చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతిష్ఠించుకునే వినాయకుల విగ్రహాలను విధిగా పోలీసులకు లింక్ ద్వారా తెలపాలని సూచించారు. తమ వద్ద సమాచారం ఉంటే మండపాల వద్ద భద్రత ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందని, నిర్వాహకులు ఇందుకు సంబంధించిన సమాచారం తమకు అందించాలని జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె. వినయ్‌కుమార్, కోహీర్ ఎస్ఐ నరేష్‌లు పేర్కొన్నారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### -సిపి డాక్టర్ అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాబోవు రెండు, మూడు రోజులు ఎడతెరిపి లేకుండా భారీవర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సిపి డాక్టర్ అనురాధ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ వర్షాల మూలంగా పోలీసు అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు వివరించారు. వర్షాలతో జిల్లాలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే డయల్ 100 లేదా పోలీసు కమిషనరేట్ కంట్రోల్ రూం నంబరు 8712667100 సమాచారం అందిస్తే తక్షణ సహాయక చర్యలు తీసుకుంటామన్నారు. 24 గంటలు పోలీసు అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. చెరువులు,కుంటల నీటి ప్రవాహంపై తగు జాగ్రత్తలు తీసుకొని ప్రత్యేక్షంగా వెళ్లి పరిశీలించాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లల్లో నివాసముంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పోలీసు అధికారులను, సిబ్బందిని సిపి అనురాధ ఆదేశించారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



విగ్రహావిష్కరణలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పారితోష్‌పంకజ్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

వెనకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి ఉత్సవం పురస్కరించుకొని, సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఏర్పాటుచేసిన నూతన విగ్రహాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య,కుటుంబసంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖామంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాటాలు,త్యాగాలు వెనకబడినవర్గాల గౌరవాన్ని కాపాడటమే కాకుండా సామాజిక సమానత్వానికి మార్గదర్శకమయ్యాయని అన్నారు. ఆయన జయంతిని రాష్ట్రస్థాయి వేడుకలుగా జరపడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి నియోజకవర్గం శాసనసభ్యులు చింతా ప్రభాకర్, జిల్లాకలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పారితోష్‌పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంఘాల ప్రతినిధులు, వివిధశాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో కేంద్రప్రభుత్వం విఫలం

### -ఎంపి సురేష్ శెట్కార్




నిరసన తెలుపుతున్న జహీరాబాద్ ఎంపి సురేష్‌శెట్కార్

**నారాయణఖేడ్, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

యూరియా పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇవ్వాల్సిన వాటా ఇవ్వకుండా నిర్లక్ష్యంచేస్తుందని తెలంగాణ కాంగ్రెస్ ఎంపిలతోకలసి పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ యూరియా పంపిణీలో కేంద్రప్రభుత్వం తెలంగాణను నిర్లక్ష్యం చేస్తుందని తెలంగాణకు 8.3లక్షల మెట్రిక్‌టన్నుల యూరియా సరఫరాచేయాల్సి ఉండగా కేవలం 5.3లక్షల మెట్రిక్‌టన్నుల యూరియా మాత్రమే అందిస్తుందన్నారు. ఈవిషయంలో కేంద్ర వైఖరికి నిరసనగా జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్ సహచర తెలంగాణ కాంగ్రెస్ ఎంపిలతోకలసి పార్లమెంట్ ఆవరణలో నిరసనచేపట్టారు. అనంతరం మీడియాసమావేశంలో కేంద్రప్రభుత్వం తెలంగాణపట్ల చూపిస్తున్న కక్షపూరిత వైఖరిని ఎండగడతామన్నారు. తెలంగాణకు మరో 3లక్షల మెట్రిక్‌టన్నుల యూరియా వెంటనే అందించాలన్నారు.

## వర్గల్ మండలంలో పొంగిపొర్లుతున్న చెరువులు

### -క్షేత్రస్థాయిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ హైమావతి



ఖాన్ చెరువును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**వర్గల్, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

వర్గల్ మండలవ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలు ఆదివారం సాయంత్రం నుండి సోమవారం తెల్లవారుఝాము వరకు కురిసిన వర్షాలకు పొంగిపొర్లుతున్నాయి. పలుచెరువులనుండి నీరు రోడ్ల పైకి చేరడంతో వివిధగ్రామాలనుండి రాకపోకలు బంద్ అయ్యాయి. మండలపరిధిలోని అంబర్‌పేట, ఖాన్‌చెరువు, వేలూరు గ్రామంలోని రంగంచెరువు, సామలపల్లిలోని సామలచెరువు వద్ద నీరు పంటపొలాలలోకి చేరి పంటలనష్టం జరిగింది. సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ హైమావతి సోమవారంసాయంత్రం సంబంధిత అధికారులతోకలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇదిలా ఉండగా శాఖారం నుండి అంబర్‌పేటకు వెళ్లేదారిలో ఖాన్‌చెరువు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో ప్రమాదకరంగా మారింది. దీంతో గౌరారం పోలీసులు ఆరోడ్డుపై వాహనాలు వెళ్లకుండా ముందస్తుగా బారికేడ్లతో దారిని బంద్‌చేశారు.

## అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు

### -జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



ఉప్పులింగాపూర్ బ్రిడ్జివద్ద వరద ఉధృతిని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్ తదితరులు

**వెల్దుర్తి, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో జిల్లాలో వర్షాలు బాగా కురుస్తున్నందున వరదలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అందుకు ప్రజలు అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ హెచ్చరించారు. సోమవారం మండలకేంద్రమైన వెల్దుర్తిలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. గత రెండురోజులనుండి కురుస్తున్న వర్షానికి మండలంలో చెరువులు కుంటలుతోపాటు హల్దీప్రాజెక్టు డ్యాంలు వరద ఉధృతితో పొంగిపొర్లుతున్నాయి. ఈసందర్భంగా మెదక్ వెల్దుర్తి ప్రధాన రహదారి ఉప్పులింగపూర్ వద్ద గల బ్రిడ్జిపైనుండి వరద ఉధృతి ఉప్పొంగిపోవడంతో రహదారినుండి ప్రయాణికులకు రాకపోకలను రెవెన్యూ, పోలీస్‌సిబ్బంది బారికేడ్లతో బంద్‌చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ లింగాపూర్ వెల్దుర్తి మధ్యలోగల బ్రిడ్జిలు పరిశీలించారు. కుక్కునూరు వద్ద గల బ్రిడ్జిని సైతం పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 48గంటలు భారీవర్షాలుపడే అవకాశం ఉందని అందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప బయట ప్రయాణం చేయవద్దని ఆయన అన్నారు. జిల్లాలో 2006 చెరువులు కుంటలు ఉండగా సుమారు 90 వరదతో నిండాయని అన్నారు. కలెక్టర్ కంట్రోల్‌రూమ్, పోలీస్ కంట్రోల్‌రూమ్‌లలో టోల్‌నెంబర్లకు ఫోన్‌చేస్తే అధికారులు వారికికావాల్సిన సహాయాన్ని అందిస్తారు. కదామండలంలోని హల్దీ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వరదనీటితో హల్దీవాగు దిగువభాగం ఉన్న చెక్‌డ్యామ్‌లో నీరుచేరి ఉధృతంగా అలుగులు పారుతున్నాయి. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ బాలలక్షి ్మ, ఎస్సై రాజు, ఎంఆర్ఐ నర్సింగ్‌యాదవ్, రెవెన్యూ,పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో ప్రాజెక్టులకు జలకళ

### -నిండుకుండలా మారిన ప్రాజెక్టులు, చెరువులు



నిండుకుండలా సింగూరు ప్రాజెక్టు

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

ఈసంవత్సరం వర్షాకాలంలో సంగారెడ్డి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీనివల్ల జిల్లాలోని అన్ని నీటి ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు పూర్తిస్థాయి నీటిమట్టాలకు చేరుకుని నిండుకుండలా మారాయి. ముఖ్యంగా జిల్లా ప్రజలు, రైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతుంది. వర్షాకాలంసీజన్ ప్రారంభం కాగానే రైతులు నార్లువేసి నీటికొరకు ఎదురు చూస్తుండగా వర్షాభావ పరిస్థితులవల్ల బోరుబావులలో నీటిమట్టం తగ్గడంతో ఆందోళన చెందిన రైతులకు ఈవర్షాలు ఊరటనిచ్చాయి. నిరంతరంగా కురుస్తున్నవర్షాలతో జిల్లాలోని ఆయామండలాల్లోని చెరువులు, కుంటలు నీటితోనిండి కళకళలాడుతున్నాయి. జిల్లాలోని ప్రధాన నీటిప్రాజెక్టులైన సింగూరు, మంజీర, నారింజవాగు వంటి నీటి ప్రాజెక్టులు నిండుకుండల్లా మారాయి. వీటిని ఇటీవలే సంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు సందర్శించారు.

**సింగూరు ప్రాజెక్టు...**

జిల్లాలోని అతి ముఖ్యమైన నీటి వనరు సింగూరు ప్రాజెక్టు. మంజీరానదిపై నిర్మించిన ఈ ప్రాజెక్టు, భారీవర్షాల కారణంగా పూర్తిగా నిండిపోయింది. జలాశయం నిండుగా ఉండటంతో హైదరాబాద్‌నగరానికి తాగునీటిసరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాపోయాయి. అలాగే, ఆయకట్టు కింద ఉన్న వేలాది ఎకరాలకు సాగునీరు పుష్కలంగా అందుబాటులోకి వచ్చింది. దీనితో రైతులకు వర్షాకాలం పంటలతోపాటు ఈయాసంగి పంటలకు కూడా సమృద్ధిగా నీరు అందుతుందనే నమ్మకంకలిగింది. సింగూరుప్రాజెక్టులో నీటిమట్టం పెరగడంతో అధికారులు అదనంగా 5గేట్లను ఎత్తి దిగువకు నీటినివదులుతున్నారు. దీనితో మంజీరా నది పరీవాహక ప్రాంతాలైన గ్రామాలలో ఇప్పటికే అధికారులు అప్రమత్తం చేశారు. ఆదివారం జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ సింగూరు ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, ఇరిగేషన్ అధికారులతో కలిసి సందర్శించారు.

**మంజీరా రిజర్వాయర్...**

సింగూరు ప్రాజెక్టుతోపాటుగా మంజీరా రిజర్వాయర్ కూడా భారీగా నీటితో కళకళలాడుతోంది. ఇక్కడినుంచికూడా హైదరాబాద్‌లోనిచాలాప్రాంతాలకు తాగునీరు సరఫరా అవుతుంది. ఈ రిజర్వాయర్ నిండటం వల్ల పర్యాటకులు కూడా ఇక్కడికి వస్తున్నారు.

**చెరువులు, కుంటలు...**

జిల్లాలో ఉన్న చిన్న,పెద్ద చెరువులన్నీ కూడా వర్షాలవల్లనిండిపోయాయి. మిషన్‌కాకతీయద్వారా పునరుద్ధరించిన చెరువులు కూడా పూర్తిస్థాయి నీటిమట్టాలకు చేరుకున్నాయి. దీనివల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయి. బోరుబావుల్లో నీటిలభ్యత పెరగడం వల్ల వ్యవసాయానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అనేక కుంటలు, వాగులు కూడా పొంగిపొర్లుతున్నాయి, దీంతో మత్స్యకారులకు మరింత జీవనోపాధి లభిస్తుంది.

**రైతులలో ఆనందం...**

నీటి వనరులు నిండటంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నీటికొరత భయం లేకుండా వ్యవసాయపనులు మొదలుపెట్టారు. ఈసంవత్సరం మంచిదిగుబడివస్తుందని ఆశిస్తున్నారు.అయితే వరదల వల్ల కొన్ని ప్రాంతాల్లో పంటలకు నష్టం వాటిల్లినా, మొత్తం మీద జిల్లా ఆర్థిక వ్యవస్థకు ఇది లాభదాయకంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

**నారింజవాగు సంగారెడ్డి జిల్లా జీవనాడి...**

సంగారెడ్డి జిల్లాలోని ముఖ్యమైన వాగులలో నారింజవాగు ఒకటి. ఇది సింగూరు ప్రాజెక్టు కింద ఉన్నప్రాంతానికి సాగునీటిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. స్థానికరైతులు, ప్రజల జీవనానికి ఈవాగు ఒకజీవనాడి. నారింజవాగు ప్రధానంగా వ్యవసాయ అవసరాలను తీరుస్తుంది. దాని పరీవాహక ప్రాంతంలోని వేలాది ఎకరాల భూమి ఈవాగునీటిపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా వర్షాకాలంలో ఈవాగు పొంగిపొర్లడంవల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి. దీంతో బోరుబావులు, బావుల్లో నీటిలభ్యతపెరిగి, రైతులకు ఎంతోలాభం చేకూరుతుంది. ఈవాగునీటితో వరి,చెరకు,మొక్కజొన్నవంటి పంటలను పండిస్తారు. నారింజవాగుపై చిన్నచిన్న చెక్‌డ్యామ్‌లు, జలాశయాలు నిర్మించడం వల్ల నీటిని నిల్వచేసి, ఎండాకాలంలో కూడా వ్యవసాయానికి ఉపయోగించుకునే అవకాశం ఉంది. కొన్ని గ్రామాలలో వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌లు తాగునీటి అవసరాలను కూడా తీరుస్తున్నాయి. ప్రభుత్వం మిషన్‌కాకతీయలో భాగంగా నారింజవాగుకు సంబంధించిన చెరువులు, కుంటలను పునరుద్ధరించడం వల్ల వాగునీటిని మరింత సమర్థవంతంగా ఉపయోగించుకునే వీలు కలిగింది.

# బొడ్మట్‌పల్లిని భారీవర్షంతో ముంచెత్తిన గుండువాగు..

☛ భయందోళనలో గ్రామస్తులు..స్పందించిన మంత్రి దామోదర్

☛ సమస్య పునరావృతం కాకుండా చూడాలని ఆదేశం



అర్ధరాత్రి గుండువాగు ఇళ్ళ మధ్యలోంచి పారుతున్న దృశ్యం



బాదితులను వివరాల తెలుసుకుంటున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

**టేక్మాల్, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

ఆదివారంరాత్రి కురిసిన భారీవర్షానికి టేక్మాల్ మండలంలో రాకపోకలు నిలిచిపోయి జనజీవనం అస్తవ్యస్తంగామారి ప్రజానీకం అతలాకుతలమయ్యారు. 161 జాతీయరహదారిని అనుకొని ఉన్న టేక్మాల్ మండలపరిధిలోని బొడ్మట్‌పల్లి గ్రామాన్ని గుండువాగు ముంచెత్తింది. ఆప్రవాహానికి సుమారు 40 ఇళ్లలోకి, చౌరస్తాలో ఉన్న దుకాణాల్లోకి నీరుచేరినష్టంవాటిల్లింది. నీరుచేరడంతో నప్రజలు ప్రాణాలు అరచేతిలోపట్టుకొని రాత్రిమొత్తం జాగారం చేశారు. విషయం తెలుసుకున్నా, సంబంధిత అధికారులెవ్వరు ఆరాత్రి రాలేనిపరిస్థితి నెలకొంది. పోలీసులు గ్రామంలోకి ఇతరవాహనాలు రాకుండా బారికేడ్లను ఏర్పాటుచేశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ మండల ప్రత్యేకాధికారి, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్యతో ఫోన్లోనమాట్లాడుతూ ఆసమస్య పునారావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను పిలిపించి ఆదేశాలను జారీచేశారు. విషయం తెలుసుకున్న మెదక్‌జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అర్డీఓ రమాదేవి గ్రామాన్ని సందర్శించి బాధితులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. గుండువాగు నీరు గ్రామంలోకి రాకుండా చర్యలుతీసుకుంటామని ఇరిగేషన్ ఈఈ రవీంద్రకిషన్ అన్నారు.జెసిబిలనుపిలిపించి ఊళ్లోకి నీరురాకుండా కాల్వనుతీయించారు. ధనుర గ్రామ శివారులో ఉన్న చెరువుకట్ట పటిష్టంగా లేకపోవడంతో నీరంతా వృథాగా వెళ్తుందని గ్రామస్థులు అధికారులకు తెలియజేశారు. దీంతో అధికారులు సంఘటనాస్థలానికిచేరి మరమ్మతులుచేయించారు. చెరువులు,కుంటల అలుగులుపారి నిండుకుండలుగా తలపిస్తున్నాయి. గుండువాగు ఉప్పొంగడంతో మండలకేంద్రానికి వచ్చేదారులన్నీ జలదిగ్బంధంతో మూసుకుపోయాయి. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. పల్వంచ,ఎలకుర్తి,కోరంపల్లి,బర్దీపూర్, కుసంగిలతోపాటు ఆయాగ్రామాల ప్రజలు, అధికారులు బొడ్మట్‌పల్లి మీదుగా మండల కేంద్రానికి చేరుకుంటున్నారు. కురిసిన భారీవర్షానికి టేక్మాల్ మండలపరిధిలోని తంపులూరు గ్రామ శివారును అనుకొని ఉన్న నీరుడికుంటకు అలుగు సరిగ్గా లేకపోవడంతో కుంటలోకి వచ్చిన నీరంతా కట్టపైనుంచి దగ్గర ఉన్న ఇళ్లలోకి నీరు రెండోసారి వచ్చింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇలా జరిగిందని గ్రామస్థులు అంటున్నారు. ఇందులో తహసీల్దార్ తులసిరాం, సిఐ రేణుకరెడ్డి, యస్ఐ రాజేష్, ఆర్ఐ సాయిశ్రీకాంత్, మండలపార్టీ అధ్యక్షులు రమేష్, ఇరిగేషన్ డిఈ సుబ్బలక్ష్మి, మండల యువజనకాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్‌గౌడ్,గ్రామపార్టీనాయకులు శంకరప్ప, వినోద్, గోపాల్, ధనుంజయ, తదితర సంబంధిత నాయకులున్నారు.

## యూరియా పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలి

**- ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలి**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు.**




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త :** వ్యవసాయ అవసరాల కోసం కేటాయిస్తున్న యూరియా ఎరువులను పక్కదారి పట్టించే వారి పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి రామకృష్ణ రావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్, సంచాలకులు గోపి తదితరులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో జిల్లాలలో అందుబాటులో ఉన్న యూరియా ఎరువుల నిల్వలు పంపిణీ వంటి పలు అంశాలపై సమీక్షిస్తూ కలెక్టర్లకు దిశానిర్ధేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మంత్రి మాట్లాడుతూ...వ్యవసాయ, ఇతర శాఖల అదికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలను నియమించుకుని, ఎక్కడ కూడా యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని సూచించారు. ముందస్తుగానే రుతుపవనాలు ప్రవేశించి సమృద్ధిగా వర్షాలు కురుస్తుండడం వల్ల పత్తి, వరి, మొక్కజొన్న తదితర అన్ని రకాల పంటలను రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏకకాలంలో సాగు చేస్తున్నారని అన్నారు. దీంతో గత సంవత్సరంతో పోలిస్తే, ఈ సీజన్‌లో ఇదే సమయానికి ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలను ఎక్కువ మొత్తంలో పంపిణీ చయడం జరిగిందన్నారు. అయితే అనేక కారణాల వల్ల కేంద్రం నుండి రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు రాష్ట్రానికి రావడం లేదని, కనీసం లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇంకా రావాల్సి ఉందని మంత్రి వివరించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అందుబాటులో ఉన్న ఎరువులను, ప్రత్యేకించి యూరియా నిల్వలను సజావుగా పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ప్రతి జిల్లాలోని ఆయా మండలాల వారీగా సహకార సంఘాలు, ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను నిరంతరం పరిశీలన చేస్తూ అవసరం ఉన్న ప్రాంతాలకు సర్దుబాటు చేయాలని సూచించారు. ఎక్కడ కూడా ఎరువుల స్టాక్‌కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ వారిలో నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి వ్యవసాయ శాఖ అదికారులు, ఆర్డీవోలు, సహకార సంఘాల వారితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని సహకార సంఘాలలో ఎరువుల నిల్వలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఒక్క ఎరువు బస్తా కూడా అక్రమంగా జిల్లా సరిహద్దులు దాటివెళ్లకుండా గట్టి నిఘా కొనాసాగించాలని అన్నారు. సొసైటీలతో ఎరువుల స్టాక్‌ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రైవేటు విక్రయ కేంద్రాలను కూడా మండల వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా తనిఖీ చేసేలా చూడాలన్నారు. ఎక్కడైనా ఎరువుల విక్రయాల్లో అవకతవకలకు పాల్పడడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం, నిర్ణీత ధర కంటే ఎక్కువ ధరకు విక్రయాలు జరపడం, ఎరువులను పక్కదారి పట్టించడం వంటివి గుర్తిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ అదికారి, మార్కెటింగ్ శాఖ అదిరాకి రియాజోద్దిన్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, పోలీసు శాఖ అధికారి పూర్ణచందర్, సంబంధిత అదికారులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో తండ్రి మృతి, కుమారుడికి గాయాలు

**దుబ్బాక, ఆగస్టు 18, ప్రభాతవార్త:**



ప్రమాదానికి గురైన ద్విచక్ర వాహనం

అతివేగంతో, అజాగ్రత్తగా వస్తున్న కారు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో తండ్రి మృతిచెందగా, కుమారుడికి గాయాలైన ఘటన దుబ్బాక మండలం హబ్సిపూర్ శివారులో ఆదివారం రాత్రి జరిగింది. దుబ్బాక ఎస్సై కీర్తి రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేటలోని కెసిఆర్‌నగర్లో నివాసముండే మంతూరి విఠల్ (55), ఆయన కుమారుడు చంద్రశేఖర్ వ్యక్తిగత పని నిమిత్తం టివిఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై దుబ్బాకకు వచ్చి తిరుగు ప్రయాణంలో సిద్దిపేటకు వెళ్తున్నారు. ఈక్రమంలో హబ్సిపూర్ విద్యుత్ ఉపకేంద్రం సమీపంలో ఎన్‌హెచ్ 765 డిజి జాతీయ రహదారిపై సిద్దిపేటనుంచి డిచ్‌పల్లివైపు వెళ్తున్న స్విఫ్ట్‌కారు అతి వేగంతో, అజాగ్రత్తగావస్తూ, వీరి ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన తండ్రి, కుమారుడిని స్థానికులు 108 సిబ్బంది సహాయంతో సిద్దిపేట ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు తండ్రిని పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. గాయపడిన కుమారుడు చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై మృతుని కుమారుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ డిచ్‌పల్లి మండలం ధర్మారంకు చెందిన అభిమన్యుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గోవా మద్యం బాటిళ్లు స్వాధీనం

**జహీరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

నియోజకవర్గ పరిధిలోని చిరాగ్‌పల్లి చెక్ పోస్టు వద్ద జాతీయ రహదారిపై సోమవారం వాహనాలను తనిఖీచేస్తున్న తరుణంలో గోవా నుంచి వస్తున్న వాహనాన్ని తనిఖీ చేయగా 74 మద్యంబాటిళ్లు పట్టుబడ్డట్లు ఎక్సైజ్ పోలీసులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐ వీణరెడ్డి, ఎస్ఐలు హనుమంతు, రమేష్, మురళి, ఇబ్రహిం రాజా, ఉమారాణిలు ఉన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత..



విద్యార్థులకు క్రీడ సామాగ్రిని అందజేస్తున్న దృశ్యం

**శంకర్‌పల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త:** మోకిల తాండలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. గ్రామ యువజన నాయకుడు వర్త్య బాబు నాయక్ ఆర్థిక సహాయంతో విద్యార్థులకు విద్యాసంబంధమైన, క్రీడా సంబంధమైన వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన అన్ని మౌలిక వసతులను సమకూర్చుతానని తెలియజేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తండాకు అలాగే అమ్మానాన్నలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ యువజనులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టుకు గిరిజన విద్యార్థులు ఎంపిక



రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన గిరిజన విద్యార్థినీలు

**తలకొండపల్లి ఆగస్టు 18, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో చదివే ఇతర గిరిజన విద్యార్థులు రాష్ట్రస్థాయి లో నిర్వహించే వాలీబాల్ జట్టుకు ఎంపికైనట్లు మండల ఎంఈఓ చెంప్ల నాయక్ తెలిపారు. ఖానాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదివే సభావాత్ ఐశ్వర్య, సభావాత్ శృతి లు రంగారెడ్డి జిల్లా తరఫున రాష్ట్రస్థాయిలో నిర్వహించే వాలీబాల్ జట్టుకు ఎంపికైనారు. రాష్ట్రస్థాయి లో నిర్వహించే వాలీబాల్ 16వ ఎస్ జి ఎఫ్ అండర్ 15 రాష్ట్రస్థాయిలో బాలికల జట్టుకు ఎంపికైనారు. తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలోని గిరిజన విద్యార్థినీలు రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు మండల ప్రజలు హర్షం వ్యక్తపరిచారు.

## పోరాట యోధుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్



**మొయినాబాద్, అగస్టు 18, ప్రభాతవార్త :** సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను కౌండిన్య గౌడ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మొయినాబాద్ మున్సిపాలిటిలోని సురంగల్‌లో గ్రామంలోని చత్రపతి శివాజి విగ్రహం వద్ద ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ వేడుకలను నిర్వహించారు, ఊరంత ర్యాలి తీసి ఆయన చరిత్ర నినాదాలతో చేశారు. ఆనంతరం పలువురు మాట్లాడుతూ... ఆయన భౌజన వీరుడు, గోల్కొండి కిల్లా పై బౌజన జెండాను ఎగరవేసి కళ్ళుగిసే, సాధారణ కూలి బిడ్డలను సైతం ఆయన ప్రభావితం చేసి మనం భౌజనులం బానిసలం కాదని భౌజనులను ఏకం చేసి 7 నెలల పాటు పాలించిన వీరుడని కొనియాడారు. ఈ కార్యాక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్దుల మహేందర్ రెడ్డి, బిజెపి నాయకులు గుమ్మాలసీతారాం రెడ్డి, ఎల్లని సురేందర్ గౌడ్, ఎల్లని సామయ్య, ఎల్లని ఎట్టయ్య, ఎల్లని శ్రీనివాస్, ఎల్లని శ్రీనివాస్, కందికొండ మహేష్ గౌడ్, మెట్టిగారి లింగమయ్య గౌడ్, భూషన్‌గౌడ్, హైతబాదు కిష్ణగౌడ్, నిర్దుల విజ్ఞేశ్వర్ రెడ్డి, బ్యాగరి శ్రీనివాస్, చేగూరి రమేష్, ఎల్లని అశోక్ గౌడ్, కందికొండ శ్రీకాంత్ గౌడ్, మెట్టిగారి రాజు, ఓంప్రకాష్, సాయి, రాఘవేందర్ గౌడ్, ఎల్లని శ్రీకాంత్ గౌడ్, చేగూరి విజయ్, ఎల్లని సాయి, దేవేందర్, ప్రశాంత్, కందికొండ విజేయ్, మహేష్‌గౌడ్, దుర్గం పాండు, కర్రోళ్ళ శ్రీధర్ తధితరులు పాల్గోన్నారు,

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలు నెరవేర్చేందుకు కృషి



ఘట్‌కేసర్‌లో సర్దార్ పాపన్నగౌడ్‌కు నివాళులు అర్పిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గౌడ సంఘం సభ్యులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 18, ప్రభాతవార్త:** బహుజనుల ధీరుడు సర్దార్ పాపన్నగౌడ్ అందించిన సేవలు చిరస్మరణీయమని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పాపన్న చౌరస్తాలో సోమవారం బహుజనుల ధీరుడు స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతిని నిర్వహించారు. ఘట్‌కేసర్ గౌడ సంఘం అధ్యక్షులు మదనగిరి సురేశ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు విచ్చేసి సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళలు అర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సర్దార్ పాపన్నగౌడ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఔరంగజేబును ఎదురించి గొల్కోండ కోటను స్వాధీనం చేసుకొని బహుజనుల సంక్షేమానికి కృషి చేసిన పాపన్న ఆశయాలకు అనుగుణంగా అందరూ కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం మాజీ చైర్మన్లు సార శ్రీనివాస్‌గౌడ్, డొంకెన బిక్షపతిగౌడ్, ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సొసైటీ డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, టిడిపి, బిజెపి, బీఆర్ఎస్‌పార్టీల అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్, కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, నాగులపల్లి రమేశ్, మాజీ సర్పంచ్ వరిగంటి వెంకటేశ్‌గౌడ్, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, దీకొండ రఘు, మంకం రవి, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, ఆర్‌బిఎస్ జిల్లా మాజీ సభ్యులు చిలుగూరి మంకయ్య, మాజీ గ్రామ సమన్వయకర్త కందకట్ల పద్మారెడ్డి, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులుగౌడ్, బేతాల నర్సింగ్‌రావు, నాయకులు మేకల దాసు, పల్లె మధుసూధన్‌గౌడ్, బండ్లగూడెం కిషోర్‌గౌడ్, లగ్గోని రమేశ్‌గౌడ్, సార శ్రీనివాస్‌గౌడ్, బోనకూర్తి అర్జున్, బింగి యుగంధర్‌గౌడ్, నల్లవెల్లి శేఖర్, కందకట్ల మాధవరెడ్డి, బీగూడెం పాండుగౌడ్, చుక్కల రవిశంకర్, పడిగెం వీరేశం, యర్కల దుర్గరాజుగౌడ్, బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, వరికుప్పల లింగస్వామి, పల్లె విజయ్‌గౌడ్, చెల్లక శ్రీధర్, మంగు రాధిక, దేశం అభిమన్యుగౌడ్, సార అభినందన్ గౌడ్, పొల్గురం మహేందర్, రొడ్డ యాదగిరి, ఎం.అరుణ్‌కుమార్, అని ల్‌గౌడ్, చందుపట్ల లక్ష్మారెడ్డి, లగ్గోని శ్రీనుగౌడ్, రాంపల్లి జగదీష్‌గౌడ్, టి.గణేశ్‌గౌడ్, అబ్దుల్‌అజీజ్, భానుప్రకాష్‌గౌడ్, ఎం.ఎ. ఖలీల్‌అక్రమ్, నంబియార్‌గౌడ్, పాముల శ్రీరాములుగౌడ్, మదనగిరి అనుష్‌గౌడ్ పాల్గొన్నారు.

## పాపన్న జీవితం ఆదర్శనీయం



దౌల్తాబాద్ మండలంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు జరుపుకుంటున్న గౌడ సంఘం నాయకులు



ఆమనగల్లులో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పిస్తున్న గౌడ సంఘం



నందిగామలో సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు జరుపుకుంటున్న గౌడ కులస్తులు



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నేతలు



తలకొండపల్లిలో సర్దాయ పాపన్న చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు



సర్దార్‌పాపన్నకు నివాళులు అర్పిస్తున్న మహేశ్‌గౌడ్ తదితరులు

**దౌల్తాబాద్ మండలంలో...**

**దౌల్తాబాద్,ఆగస్టు 18,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా మండలంలోని గౌడ సంఘం నాయకులు మట్లాడుతూ...తెలంగాణ ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న నిలిచాడని,గొల్కొండాను ఎలిన బహుజన చక్రవర్తిగా సర్వాయి పాపన్న అసమాన్య ధైర్యాన్ని ప్రదర్శించాడని కొనియాడారు.సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితోనే నేటి యువత వారి ఆశాయాలను కొనసాగించాలని పలువురు ఈ సంధర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు,యువకులు,పాల్గొన్నారు.

**ఆమనగల్లు మండలంలో...**

**ఆమనగల్లు, ఆగస్టు18 , ప్రభాతవార్త:** బహుజనుల అభివృద్ధి కొరకు మొఘల్స్‌తో విరోచిత పోరాటం, ప్రాణ త్యాగం చేసిన యోధుడు సర్వాయి పాపన్న జీవితం, ఆశయాలు అన్ని తరాలకు ఆదర్శనీయమని గౌడ సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షుడు చుక్క అల్లాజీగౌడ్ అన్నారు. ఖిలాషాపూర్ కేంద్రంగా పాపన్న అందించిన పాలన తరతరాలు స్మరించుకునేలా ఉందని, బడుగు, బలహీనవర్గాల సంక్షేమంతోపాటు పేద ప్రజల పక్షాన పోరాటం చేసిన ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని ఆయన కొనియాడారు. సోమవారం సర్వాయి పాపన్న జయంతి సంధర్భంగా ఆమనగల్లు మండల గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు. ఆమనగల్లు పట్టణంలోని కాటమయ్య గుట్ట వద్ద ఉన్న పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు గజ్జె వెంకటయ్యగౌడ్‌ల అధ్యక్షతన జరిగిన వేడుకలకు గౌడ సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షుడు చుక్క అల్లాజీగౌడ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. అంతకు ముందు పట్టణంలోని ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. సర్వాయి పాపన్న సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో తాలూకా ఉపాధ్యక్షుడు గంగరవిందర్,వెంకటేశ్‌గౌడ్, బాలకృష్ణ గౌడ్, దూసకంటి యాదయ్యగౌడ్, అల్లాజీగౌడ్, నిరంజన్ గౌడ్, సతీష్‌గౌడ్, నరసింహగౌడ్ పాల్గొన్నారు.

**నందిగామ మండలంలో..**

**నందిగామ ఆగస్టు 18 ప్రభాతవార్త :** బహుజన పోరాటాల వీరుడిగా అందరి గుండెల్లో నిలిచిపోయిన సర్దార్ సర్వాయి పాపన్న జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమని నందిగామ మండల గౌడ సంఘం నాయకులు అన్నారు. సోమవారం సర్ధార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని వారు నందిగామ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.మొఘల్ సామ్రాజ దూరంగతాలను ఎండగడుతూ, వారి పెత్తనాన్ని ఎదిరించి గోల్కొండ కోటను జయించిన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న అని ఆయన సేవలను కొనియాడారు. ఈ వేడుకల్లో పెంటయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్, బి జంగయ్య గౌడ్, చించేటి కృష్ణ , మహేష్ ,బి లింగం, శ్రీహరి గౌడ్, శివ గౌడ్, అగ్గి జంగయ్య గౌడ్, సారా బాలయ్య, బాలరాజ్ , రాజు, ప్రేమ్ కుమార్, పాశం బాలరాజ్, వెంకటేష్, అగ్గిసూరి, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో..**

**షాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** పోరాటాల యోధుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ సంఘం నాయకులు అన్నారు. సోమవారం సర్ధార్ పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆవరణలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా కార్యదర్శి నక్క శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, నాయకులు దర్పలి రవీందర్ గౌడ్, రఘునందన్ గౌడ్, శివలింగంగౌడ్, వెంకటేష్ గౌడ్, గౌరీశ్వర్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

**శంకర్ పల్లి మండలంలో..**

**శంకర్ పల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా శంకర్ పల్లి ప్రధాన చౌరస్తాలో నివాళులు అర్పించిన బీజేపీ శంకర్ పల్లి నాయకులు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి మాట్లాడుతూ..మొఘల్ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతుడు. గెరిల్లా యుద్ధ వ్యూహాలతో మొఘలులను గజగజవణికించిన యోధుడు. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం కృషి చేసిన కృషీవలుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. శ్రీనిశాంత్, రచించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర పుస్తకాన్ని కార్యక్రమంలో పాల్గొన్న వారికి అందించారు. అనంతరం చౌరస్థలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బీజేపీ నాయకులు సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి , జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ మధు మోహన్ రెడ్డి , శంకర్ పల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిసోల్ల వెంకటేశ్, మాజీ అధ్యక్షులు బీర్ల సురేష్, మాజీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాజ్ కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు జయరాం రెడ్డి, కృష్ణ రెడ్డి, నరేగూడెం నరసింహ రెడ్డి, ఏనుగు నరసింహ రెడ్డి, అనిశెట్టి సురేష్ మరియు సేవ ఫౌండేషన్ సభ్యులు నాయకులు, పాల్గొన్నారు.

**తలకొండపల్లి మండలంలో...**

**తలకొండపల్లి ఆగష్టు 18, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో సోమవారం సర్వాయి సర్దార్ పాపన్న 375 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ బహుజన నాయకుడని, గౌడ కులస్తులు అతని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అతని అడుగుజాడల్లో నడవాలని వారు తెలియపరచాలి. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండలాధ్యక్షుడు బత్తుల బాల కుమార్ గౌడ్, విష్ణు గౌడ్, మహేష్, అశోక్, గణేష్ పాల్గొన్నారు.

**షాద్ నగర్ పట్టణంలో**

**కేశంపేట ఆగస్టు 18 ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బహుజన రాజ్యాధికారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ధీరుడు, పెత్తందారుల అరాచకాలను మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని ప్రేమ్ కుమార్ గౌడ్ అన్నారు.సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా సోమవారం షాద్ నగర్ పట్టణంలోని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి అర్పించారు. ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్, నర్సింలు గౌడ్, లింగం గౌడ్, గౌతాపురం శ్రీకాంత్ గౌడ్, సుధాకర్ గౌడ్, మరియు గౌడ సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్ మున్సిపల్‌లో**

**ఘట్‌కేసర్, ఆగష్టు 18, ప్రభాతవార్త:** బహుజనుల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీకగా సర్దార్‌పాపన్నగౌడ్ నిలిచారని మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కల్లుగీత సహకార సంఘం భవనంలో సోమవారం బహుజన రాజ్యస్థాపకుడు స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా మహేశ్‌గౌడ్‌తో పాటు గౌడ సంఘం నాయకులు, సభ్యులు సర్దార్‌పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. సమ, సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో పోరాడిన ధీరుడు సర్దార్‌పాపన్నగౌడ్ అని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కొనియాడారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వేముల భాస్కర్‌గౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, వేముల గోవర్ధన్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు తాటికొండ మల్లేశ్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు వేముల శంకర్‌గౌడ్, గ్రామకాంగ్రెస్ అధ్యక్షులు వేముల రాజుగౌడ్, వేముల రమేశ్‌గౌడ్, వేముల ప్రవీణ్ గౌడ్, వేముల మణిశరణ్‌గౌడ్, మండల శరత్‌గౌడ్, మణి గౌడ్, వంశీగౌడ్‌లు పాల్గొన్నారు.

## పనిచేయని అధికారులను బదిలీ చేయండి

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**
**- కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు**



మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి.

**మహేశ్వరం, ఆగస్టు 18 ప్రబాతవార్త :** మహేశ్వరం నియోజకవర్గంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ అదికారులు రెవెన్యూ శాఖ, పోలీస్, మండల పరిషత్,పంచాయతీరాజు తదితర శాఖల్లో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది పనితీరుపై చర్యలు తీసుకోవాలని, మరి కొంతమందిని బదిలీ చేయాలని ఈ మధ్యకాలంలో కేఎల్ఆర్‌కు పెద్ద మొత్తంలో ఫిర్యాదులు అందుతున్నాయి. కొన్ని విషయాల్లో కేఎల్ఆర్ ఆచితూచి అడుగులు వేస్తూ పై స్థాయి అదికారులకు తమ పనితీరు మార్చుకుంటూ క్రింది స్థాయిలో పనిచేస్తున్న అదికారులను సిబ్బందిని విధుల నిర్వహణలో పారదర్శకంగా పాటించాలని సూచించినప్పటికి కొంతమంది అదికారులు మాత్రం మార్పు కనిపించడం లేదు. కొంతమంది మాత్రం ఇంకా విధులు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తరచుగా కాంగ్రెస్ నాయకులు కెఎల్ఆర్‌కు ఫిర్యాదు చేస్తున్నారు. కొంతమంది అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని కేవలం బీఆర్ఎస్ నాయకులకు కొమ్ముకాస్తున్నారని పేర్కొంటున్నారు. కొంతమంది రెవెన్యూ అధికారులు మున్సిపల్ కమిషనర్లు, కార్పోరేషన్ కమిషనర్లు పై కూడా కేఎల్ఆర్ దృష్టికి తెస్తున్నారు. ఈ ఫిర్యాదులపై కేఎల్ఆర్ ఎప్పటికప్పుడు తన క్యాంపు కార్యాలయం నుంచి నేరుగా ఆయా కమిషనర్లు ఎమ్మార్వోలు,ఎంపిడివోలు ఇతర పై అధికారులతో స్వయంగా మాట్లాడుతూ కొన్ని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కార దిశలో పనిచేస్తున్నప్పటికి కొంతమంది అదికారులు మాత్రం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ కాంగ్రెస్‌కు ఇబ్బంది కలిగించే చర్యలకు పూనుకుంటున్నారని పలువురు కాంగ్రెస్ నాయకులు నిర్మోహమాటంగా కెఎల్ఆర్‌కు వివరిస్తున్నారు. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ అదికారులుగా పనిచేస్తున్న మండల గ్రామస్థాయి అదికారులు ప్రజలకు ఆమోదయోగంగా పనిచేయాలని ఎక్కడ అవినీతి అక్రమాలకు పాల్పడకూడదని అలాంటి వారిపై ప్రభుత్వ పరంగా చర్యలు ఉంటాయని కెఎల్ఆర్ బహిరంగంగా హెచ్చరించారు. ఇక సొంత పార్టీ నుంచి ఆయా గ్రామాలు ప్రాంతాల నుంచి కెఎల్ఆర్‌కు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. మునుముందు ప్రభుత్వ అధికారుల తీరుపై కెఎల్ఆర్ ఎలాంటి చర్యలు చేపడుతారు వేచి చూడాల్సిందే.

## అక్రమ లేఅవుట్ల, బిల్డర్ల తీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**-వ్యవసాయం చేసుకుని జీవిస్తున్న భూమిని వెంఛర్‌లో కలుపుకొని అంతస్థుల భవన నిర్మాణాలు..**




మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు లింగాయకుంట చెరువు ఎఫ్‌టిఎల్‌లో అక్రమ లేఅవుట్లపై, బిల్డర్ల తీరుపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన భాధిత రైతు దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, ప్రభాతవార్త**

లింగాయకుంట చెరువు ఎఫ్‌టిఎల్‌లో చేసిన అక్రమ లేఅవుట్లపై, భవనాల నిర్మాణాల బిల్డర్ల తీరుపై ఖాజీగూడకు చెందిన రైతు గుర్రాల రాజు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసి ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి ఆ తరువాత విలేకరులతో మేడ్చల్ మండల ఖాజిగూడ గ్రామానికి చెందిన బాధిత రైతు గుర్రాల రాజు ఆవేదన వ్యక్తం చేస్తూ తమకు తాతల నుంచి సంక్రమించిన ఎకరంన్నర భూమిని పక్కన భూమిని కొనుగోలు చేసిన బిల్డర్లు తన భూమిని కలుపుకుని కాజేసి వెంఛర్లు చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. తన భూమిని కలుపుకుని అక్రమ లేవుట్లను చేసి అక్రమ భవననిర్మాణాలు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు. బిల్డర్లు తుమ్మల శ్రీనివాస్‌రెడ్డితో పాటు మరి కొందరు తన భూమిని ఆక్రమించారని ఫిర్యాదు చేశారు. తాను వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు పంటలు ధ్వంసం చేసి తనభూమిని కబ్జా చేశారని ఆయన ఆరోపించారు. లింగాయకుంట చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలోనే ప్లాట్లు విక్రయిస్తూ బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారని ఆయన ఆరోపించారు. సర్వేనెంబర్లు 12నుంచి 22వరకు చెరువులోకే వస్తాయని, వీటి కోసం హెచ్‌ఎండిఏ 2014లో ప్రకటించినా, 2015లో అక్రమ లేఅవుట్లకు పర్మిషన్ ఇచ్చారని అన్నారు. ఈ నిర్మాణాలను ఆపాలని హైకోర్టును కూడ ఆశ్రయించటం జరిగిందని, గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధికారులు వాటిని పట్టించుకోకుండ ఆశిస్తూ బిల్డర్లకు సహకరిస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇనాం భూములకు ఆర్సీ సర్టిఫికెట్ లేకపోయినా నకిలీ సెల్‌డీడ్స్ ఆధారంగ 13ఎకరాల 38గుంటల భూమిని లేఅవుట్‌లో చేర్చారని అన్నారు. వాస్తవంగా 12ఎకరాల భూమిని చిన్న,పెద్ద తాతల ద్వారా వారు కొనుగోలు చేశారని, ఆ భూమిలోనే తన భూమి 1.30ఎకరాలు భూమిని కలుపుకుని మొత్తం 13ఎకరాల 38గుంటలలో లేవుట్‌చేసి అక్రమంగ హెచ్‌ఎండిఏ అనుమతులతో లేవుట్ చేశారని గుర్రాల రాజు ఆరోపించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ సంబంధితులపై అధికారులపై, బిల్డర్లపై తగు చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను, అదనపు కలెక్టర్‌ను కోరారు.

## శానిటేషన్ పనులు సక్రమంగా చేపట్టాలి

**- సర్కిల్ ఇన్‌చార్జీ కమిషనర్ సురేందర్ రెడ్డి**



**అత్తాపూర్ ఆగస్టు18,ప్రభాతవార్త :** పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని భారీ వర్షాల నేపథ్యంలో శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రోడ్లపై నిటి నిల్వ లేకుండా శుభ్రంగా ఉంచాలని రాజేంద్రనగర్ సర్కిల్ ఇన్‌చార్జీ కమిషనర్ సురేందర్ రెడ్డి సూచించారు.సోమవారం సర్కిల్ పరిధిలోని దుర్గానగర్‌లో శానిటేషన్ పనులను కమిషనర్ సురేందర్ రెడ్డి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వర్షాలు కురుస్తుండడంతో రోడ్డుపై నీరు ఆగకుండా చూడాలన్నారు.వీధులను శుభ్రంగా ఉంచాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ఎస్‌బిఐ రివార్డ్స్ యాప్‌ను ఓపెన్ చేయవద్దు

### కేశంపేట ఎస్ఐ రాజ్ కుమార్

**కేశంపేట ఆగస్టు 18 ప్రభాతవార్త**

గత కొంతకాలంగా ఎస్‌బిఐ యాప్ నుండి ప్రజలకు వాట్సాప్‌లో వీఐపీ రివార్డ్స్ పాయింట్స్ అంటూ మెసేజ్ లు వస్తున్నాయి.ఏదో మెసేజ్ వచ్చిందని వాటిని క్లిక్ చేసి డౌన్లోడ్ చేసుకుంటే ఆమెసేజ్‌ను పంపుతున్న దుండగులు ఫోన్ లను హ్యాక్ చేస్తున్నారు.సెల్ నెంబర్ కు లింకు ఉన్న బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులు లాగేసుకుంటున్నారు. ఈనేపథ్యంలో అమాయక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.అంతేకాక బాధితుని ప్రమేయం లేకుండా అదే సెల్ నెంబర్ తో అలాంటి మెసేజ్ ను ఇతరులకు ఆనెంబర్ కు,అనుబంధంగా ఉన్న గ్రూపులలోకి ఫార్వర్డ్ చేస్తున్నారు.ఆసమయంలో ఫోన్ నెంబర్‌ను హ్యాక్ చేయడం కారణంగా వాట్సప్ కూడా పనిచేయదు. అంతేకాక ఆమెసేజ్‌ను క్లిక్ చేసిన వారి అకౌంట్ నుండి దుండగులు డబ్బులు లాగేసుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.కేశంపేట మండలం లేమామిడి గ్రామంలో మార్చి 22న ఇలాంటి వేరే ఫ్రాడ్ ఐడితో దుండగులు ఇలాంటి ఘటనకు పాల్పడగా సోమవారం కాకునూరు గ్రామంలో ఉదయం 10 గంటల ప్రాంతంలో మరోసారి చోటుచేసుకుంది.వివరాలలోకి వెలితే కేశంపేట మండలం కాకునూరు గ్రామానికి చెందిన బొజ్జ వెంకటేష్ అనే కిరాణ దుకాణం యజమానికి సోమవారం ఉదయం 10 గంటల సమయంలో ఎస్బిఐ రివార్డ్స్ యాప్ నుండి మెసేజ్ వచ్చింది.ఆమెసేజ్ ను క్లిక్ చేసి డౌన్లోడ్ చేశాడు.వెంటనే అతని సెల్ ఫోన్ నెంబర్ హ్యాక్ అయింది.ఆయన నెంబర్ నుండి దానికి లింకు ఉన్న మిత్రుల సెల్ నెంబర్లకు,ఆయనకు అనుబంధంగా ఉన్న వాట్సాప్ గ్రూపులకు దుండగులు అలాంటి మెసేజ్ ను ఫార్వర్డ్ చేశారు. అంతేకాక వాట్సాప్‌ను బ్లాక్ చేశారు.ఈనేపథ్యంలో ఆందోళనకు గురయ్యాడు.బాధితుడు పోలీసులను ఆశ్రయించగా వాట్సాప్ మొత్తాన్ని తొలగించి తిరిగి డౌన్లోడ్ చేసి సమస్యకు సమాప్తం పలికారు. కానీ లేమామిడి గ్రామానికి చెందిన బైండ్ల రమేష్ కు గుర్తుతెలియని దుండగుల నుండి మెసేజ్ రావడంతో దానిని క్లిక్ చేసి డౌన్లోడ్ చేయగా 16 వేల రూపాయలు అకౌంట్ నుండి లాగేసుకున్నారు.ఈనేపథ్యంలో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.అయినా డబ్బులు నేటి వరకు కూడా రికవరీ కాలేదు.ఇట్టి విషయాలపై ఎస్ఐ రాజ్ కుమార్ స్పందిస్తూ తప్పుడు మెసేజ్ లు వస్తే వాటిని ప్రజలు క్లిక్ చేసి,డౌన్ లోడ్ చేయడం వంటి పనులు చేయకూడదని సూచించారు. తొందరపడి అలా చేసినట్లయితే వారి అకౌంట్ నుండి దుండగులు డబ్బులు డ్రా చేసుకునే ప్రమాదం ఉందని వివరించారు.ఫ్రాడ్ మెసేజ్ లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## మాజీ ఎమ్మెల్యే యడ్మకు ఘన నివాళి

**ఆమనగల్లు,ఆగస్టు18, ప్రభాతవార్త:** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే యడ్మ కిష్టారెడ్డి రాజకీయ జీవితం ఆదర్శనీయమని కల్వకుర్తి మాజీ శాసనసభ్యుడు గుర్కా జైపాల్ యాదవ్ అన్నారు. కల్వకుర్తి ప్రాంతంతోపాటు రైతాంగాభివృద్ధికి కిష్టారెడ్డి పరితపించేవారన్నారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తిబాలస్వామి ఆధ్వర్యం లో సోమవారం ఆమనగల్లు పట్టణంలో యడ్మ కిష్టారెడ్డి 5వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గుర్క జైపాల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసంధర్భంగా రాజీవ్ చౌరస్తాలో యడ్మ కిష్టారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యడ్మ కిష్టారెడ్డి సేవలు చరిత్రలు చిరస్థాయిలో నిలిచి పోయాయని, ముఖ్యంగా కల్వకుర్తి ప్రాంతం ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను ప్రత్యేకంగా ఆయన ఉదహరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మునిపాలిటీ అధ్య క్షులు పత్య నాయక్, మున్సిపాలిటీ వర్కింగ్ ప్రసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, వైస్ ప్రసిడెంట్ పూసలి భాస్కర్, యూత్ వింగ్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్, బిఆర్ఎస్ వడ్డెమోని శివకుమార్, లండం యాదయ్య, రమేష్ నాయక్, విటాయి పల్లి రమేష్, ఖుద్దూస్, మణిపాల్, మల్లేష్, రహుఫ్, వడ్డె జంగయ్య పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహాల ప్రతిష్టాపనకు దరఖాస్తు చేసుకోండి

### -కేశంపేట సిఐ నరహరి

**కేశంపేట ఆగస్టు 18 ప్రభాతవార్త :**
కేశంపేట మండల పరిధిలోని గ్రామాలలో గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన చేయదలచిన యువకులు కచ్చితంగా ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలి దరఖాస్తు చేసుకున్న కాపీని పోలీస్ స్టేషన్ కు సమర్పించాలని కేశంపేట సిఐ నరహరి తెలిపారు.

## సిపిఎస్ రద్దు చేయాలి




**పరిగి ఆగష్టు 18 ప్రభాతవార్త**
పరిగి నియోజకవర్గం, పూడూర్ మండల కేంద్రంలో సిపిఎస్ రద్దు చేయాలనే డిమాండ్ కొరకు హైదరాబాదులో చేపట్టే మహా ధర్నా కార్యక్రమ గోడపత్రికను పి.ఆర్.టి.యు. పూడూర్ మండల అధ్యక్షులు శివ కుమార్ ఆధ్వర్యంలో విడుదల చేశారు.. వారు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని, ఓపిఎస్ ఉద్యోగులకు మద్దతుగా నిలవాలని, ప్రభుత్వానికి చేరే వరకు పి.ఆర్.టి.యూ పోరాటం చేస్తుందన్నారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యద ర్శి ప్రవీణ్ కుమార్ , గౌరవ అధ్యక్షులు ప్రసాద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజిలయ్య, . రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి మాధవ రెడ్డి, భావన రూషి , జిల్లా బాధ్యులు శేఖర్, శివయ్య, శ్రీనివాస్ రావు, ఉమర్ ఖాన్, మాణిక్యచారి, సునందం రత్నం, పల్లవి, వాణి , మాలతి , వరలక్ష్మి, రూహితబస్సుమ్, బిస్మిల్లా బేగం పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**కేశంపేట ఆగస్టు 18 ప్రభాతవార్త**
కేశంపేట మండల కేంద్రంలో ఘనంగా పోచమ్మ బోనాలను నిర్వహించారు. గ్రామస్తులు బోనాలతో డప్పు చప్పులతో శివసత్తుల ఆటపాటలతో, సన్నాయి మేళాలతో గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించి వారి ముక్కులను చెల్లించుకున్నారు. వర్షాలు బాగా కురిసి పాడిపంటలు బాగా పండి గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండేలా దీవించమని అమ్మవారిని వేడుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## రవీందర్‌రెడ్డి సేవలు అభినందనీయం




సోమవారం ప్రభుత్వ గోదాం వద్ద పిచ్చి మొక్కలను తొలగిస్తున్న జెసిబి

**నవాబుపేట,ఆగస్టు 18 ప్రభాతవార్త**
మండల పరిధిలోని పులుమామిడి గ్రామానికి చెందిన రత్నమొళ్ళ రవీందర్‌రెడ్డి నిస్వార్థంతో చేస్తున్న సేవలకు గాను పలువురి చేత ప్రశంసలు పొందుతున్నారు. ఆయన చేతనైనంత సహాయం చేయడం పట్ల పలువురు అభినంధిస్తున్నారు. తన వద్దనున్న జేసిబి, టిప్పర్‌లతో సహాయంతో సాధ్యపడే పనులను నిర్వహించడం, అవసరమైన సందర్భంలో స్వంత డబ్బులను వ్యచ్చించి పనులు చక్కబెడుతున్నారు. దాదాపుగా 15 సంత్సరాల ఆయన మండలంలో ఆయన సేవసంధిస్తున్నారు. మండల కేంద్రంలో పోలీసు స్టేషన్‌కు ఒక వైపు ప్రహారి గోడను నిర్మింపజేశారు. ఆయా ప్రభుత్వ పాఠశాలలకు బ్యాండు పరికరాలు, బల్లలు, బెంచీలు, సమకూర్చడంతో పాటు పాఠశాల ప్రాంగణాల్లో పిచ్చి మొక్కల తోలగింపు, గుంతలు పూడ్చడం, అదేవిధంగా ఆయా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం చేదయడం లాంగి పనులను నిర్వహిస్తున్నారు. ఇటీవల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు ఎలుకల బెడదను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటచే కారణమని భావించిన తరుణంలో స్పంధించిన రవీందర్‌రెడ్డి వెంటనే ఆయనకు సంబంధించిన జేసిబి సహాయంతో పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించారు. దీంతో విద్యార్థులకు ఎలుకల బెడద నుండి విముక్తిని కల్పించారు. అందుకు గాను పలువురు ప్రశంసించారు. స్వగ్రామంలో ప్రజలకు ఏదైనా సాముహిక సమస్య ఉంటే వెంటనే స్పంధించి వాటిని త్వరగతిన పరిస్కారం చేయడం రివాజు. ప్రధాన కూడలళ్ళ వద్ద గ్రామస్తులు సేద తీరడానికి సిమెంట్‌తో తయారు చేసిన బెంచీలను ఏర్పాటు చేశారు. రైతు రోడ్లను చదును చేయడం వాటిపై మట్టిపోయించి రాకపోకలకు అనుకూలంగా పనులు చేయించడంతో రైతులు సహితం ఆయన సేవలను అభినంధించారు. ఈ విధంగా ఆయన వివిధ రకాల సేవలను అంధిస్తూ రత్నమొళ్ళ రవీందర్ (త్రిపుల్‌ఆర్) పేర ఆయన ఆయా సేవలు అంధిస్తు ప్రజ ఆధరణ పొందుతున్నారు. డబ్బులు చాల మంది వద్ద ఉంటాయి కానీ సేవాగుణం కొందరికే ఉంటుంది. నిస్వార్థంతో అంధిస్తున్న రవీందర్‌రెడ్డి పేవలు అభినందనీయమని పలువురు అంటున్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అందరికీ ఆదర్శనీయుడు

### - జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి




పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త :**
ట్యాంక్ బండ్‌పై రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్నగౌగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనుండటం హర్షనీయమని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాన బహుజన రాజ్యస్థాపకుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌగ్ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో కలెక్టర్ ముఖ్య అతిధిగా హజరైయ్యారు. అనంతరం పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కలవృత్తిని ఎంచుకుని జీవనం సాగిస్తూ భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డపై దళిత బహుజన మైనార్టీలతో కలిసి ప్రజారాజ్యాన్ని నిర్మించారని తెలిపారు.కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్పూర్తితో నాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ అందరికీ ఆదర్శనీయుడని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీఆర్ఓ సంగీత, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అదికారి కేశూరాం, బీసీ ఫ్రంట్ నాయకుడు మల్లేష్ యాదవ్, సుధాకర్ గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్ ప్రతీక్‌జైన్



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, ఆగష్టు 18, ప్రభాతవార్త :** ప్రజా వాణిలో వచ్చే ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదుల ు వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులను తమ సమస్యల ు కలెక్టర్‌కు విన్నవిస్తూ భూ సమస్య లు, ఇందిరమ్మ ఇల్లు, ఎలక్ట్రిసిటీ, గ్రామ పంచాయతి, విద్యా శాఖ, ఆసరా పెన్షన్‌లకు సంబంధించి ఫిర్యాదులు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులు సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలు వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. జిల్లాలో జరిగే స్కూల్స్ పేయింటింగ్ పనులు, మైనర్ రిపేర్ పనులు, బయో మెట్రిక్ అటెండెన్స్, ప్యాడి ప్రోక్యూర్ మెంట్, విద్యుత్తు పలు అంశాల పై సంబంధిత అధికారులతో అరా తీశారు. బయో మెట్రిక్ అటెండెన్స్ వంద శాతం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్‌చౌదరి, డీఆర్ఓ మంగిలాల్, ఆర్‌డీఓ వాసుచంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంబురామన్న జాతరకు పోటెత్తిన భక్తజనం

### -శివనామ స్మరణతో మారుమోగిన ఆలయ పరిసరాలు
### -అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భారీ పోలీసు బందోబస్తు



జాతరకు హాజరైన భక్తజనం



మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

**పెద్దేముల్, ఆగస్టు 18, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండలం తట్టెపల్లి అటవీప్రాంతంలో వెలిసిన అంబురామన్న జాతరకు భక్తజనం పోటెత్తారు. శ్రావణమాసంచివరి సోమవారం కావడంతో వికారాబాద్, హైద్రాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, సంగారెడ్డి జిల్లాలో నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొని అంబురామేశ్వరుడి దర్శనం చేసుకున్నారు. శ్రావమాసం ప్రారంభం నుంచి చివరి వరకు ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు స్వామి వారి దర్శన అనంతరం విరమింపచేశారు. దట్టమైన అటవీప్రాంతంలో వెలిసిన అంబురామేశ్వరుడి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ప్రారంభం నుంచే నిత్యాన్నదానాన్ని నిర్వహించారు. భక్తుల కోలహలం, భజన సంకీర్తనలతో ఆలయ పరిసరాలు శివనామ స్మరణతో మారుమోగాయి.భక్తులకు అన్ని రకాల వసతులను ఆలయ కమిటి అధ్యక్షుడు వెంకటేశం తదితరులు ఏర్పాట్లు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ వేణుకుమార్ తెలిపారు.

**అంబురామన్న ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**
**: చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి**

అంబురామేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రభుత్వ చీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం తట్టెపల్లి అంబురామేశ్వరుడిని పట్నంమహేందర్‌రెడ్డి దర్శించి పూజలు నిర్వహించారు. ఆయన వెంట రాష్ట్ర టీపీసీసీ ప్రచారకర్త కరణం పురుషోత్తంరావు, జి,రవిందర్, కేశవరావు, తదితరులుఉన్నారు. ఎంఎల్‌సికి స్వాగతం పలికిన వారిలో ఆలయ కమిటి అధ్యక్షులు యు.వెంకటేశం, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, సోసైటిఉపాధ్యాక్షులు అంజయ్య, డీలర్ అంజయ్య, మాజీ వైస్ యంపిపి లక్ష్మన్, నర్సిములు, శంకర్‌నాయక్, భగవాన్, సాబేర్, తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్‌తదితరులు ఉన్నారు.

## రోడ్డు కబ్జాను తొలగించాలి

### -కాలనీవాసులకు న్యాయం చేయాలి
### -తూంకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద రెడ్డి కాలనీవాసుల ఆందోళన




తూంకుంట మున్సిపల్ ఆఫీస్ వద్ద రెడ్డి కాలనీవాసులు కాలనీలో రోడ్డు కబ్జాను తొలగించాలని బాధిత కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేసి ధర్నా చేయగా పాల్గొని మద్దతు తెలిపిన మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్,తదితరుల దృశ్యం

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఆగస్టు 18, ప్రభాతవార్త**
తూంకుంటలోని రెడ్డి కాలనీ వద్ద వెంఛర్ రోడ్డును కబ్జా చేశారని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు కబ్జాను తొలగించాలని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తూంకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేసి ధర్నా చేశారు. సోమవారం శామీర్‌పే మండలంలోని తూంకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద తూంకుంటలోని రెడ్డికాలనీ వద్ద రోడ్డును కొందరు కబ్జా చేసి రోడ్డులో బోరు వేసి మామిడి చెట్లను నాటారని వారు ఆరోపిస్తూ ఆ కాలనీవాసులు అందోళన వ్యక్తం చేశారు. వీరికి రెడ్డి అసోసిషియేషన్, బాధిత కుటుంబాల వారికి తూంకుంట గ్రామ మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్ మద్దతు తెలిపి వెంటనే రెడ్డి కాలనీ వద్ద రోడ్డును కబ్జా చేసిన దాన్ని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కబ్జాను తొలగించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌కు, టిపిఓకు పలుసార్లు తెలిపినా పట్టించుకోవటం లేదని తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. వెంటనే రోడ్డు కబ్జాను తొలగించాలని ఆయన కోరారు. తూంకుంటలోని ఆ వెంఛర్‌లో సుమారు 133ప్లాట్లు చేశారని, వీటిలో ఇప్పటి వరకు 30 కుటుంబాలు నివాసాలు ఉండి ఇళ్ల నిర్మాణాలు చేసుకుని జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. మరో 30మంది వరకు ఇళ్ల నిర్మాణాల కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారని అన్నారు. అయితే అయితే రెండు నెలల క్రితం గ్రామానికి చెందిన వ్యక్తి గూడురు సత్తిరెడ్డి అనే వ్యక్తి మరొకరు వెంకట్‌రెడ్డిలు రెడ్డికాలనీ రోడ్డును కబ్జా చేసి రోడ్డును మూసివేశారని, దారిలోనే బోరు వేసి మామిడి చెట్లను నాటారని అన్నారు. దీంతో కాలనీవాసులు అందరం కూడ బయటకు అవసరాలకు వెళ్లాలన్నా, పిల్లలకు స్కూల్‌కు వెళ్లాలన్నా బస్సులు రావటానికి దారి లేక పోవటంతో ఇబ్బందులు పడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేరే వారి ప్లాట్ల నుంచి దారి చేసుకుని రాకపోకలు బయటకు నిర్వహిస్తున్నామన్నారు. ప్లాట్ల వారు కూడ తమ పాట్ల నుంచి వెళ్లవద్దని అంటున్నారని, దీంతో మాకు దారి అనేది లేకుండా పోతుందన్నారు. ఈ విషయంపై కమిషనర్‌కు, టిపిఓకు, తహసీల్దార్‌కు, జిల్లా అదనపు కలెక్టర్‌కు, కలెక్టర్‌కు కూడ ఫిర్యాదు చేశామని సంబంధిత అధికారులు స్పందించకపోవటం భాదాకరమని ఆ కాలనీ అసోసిషియేషన్ అధ్యక్షులు రత్నాకర్ పేర్కొన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు,టిపిఓ, మున్సిపల్ కమిషనర్ స్పందించి రోడ్డు కబ్జాను తొలగించాలని కోరారు. ఆ తరువాత జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలిసి రోడ్డు కబ్జాను తొలగించాలని వెంటనే చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని రెడ్డి కాలనీ అసోసిషియేషన్ వారు, బాధిత కుటుంబాల వారు కలిసి అందజేసి న్యాయం చేయాలని కోరారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ వద్ద వారు ఆందోళన వ్యక్తం చేశారు.

## పండగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### శాంతి సమావేశంలో సిఐ, మున్సిపల్ కమిషనర్



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ యోగేష్

**శంకర్ పల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త:**
పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని శంకర్ పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. మున్సిపల్ పరిధిలో వినాయక ఉత్సవాలు నిర్వాణపై మణి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...నిబంధనలు పాటిస్తూ వినాయక ఉత్సవాలను నిర్వహించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వినాయక మండపాలు ఏర్పాటు చేయాలని రోడ్డు మధ్య ప్రదేశాల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేసి వివాదాస్పద వాతావరణం కల్పించవద్దని, వాన దారులకు, ప్రజలకు అంతరాయం కల్పించొద్దని, పోలీసుల సలహాలు సూచనలు పాటించాలని, ప్రతి ఒక్కరు ఐక్యమక్యంగా ఉండాలనే ఆలోచనతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించాలని, యూత్ సభ్యులు గణేష్ నవరాత్రి ఉత్సవాలను సామరస్యంగా ఎటువంటి గొడవలు లేకుండా ఉత్సవాలు నిర్వహించి ప్రశాంతంగా నిమర్జన కార్యక్రమాలు పూర్తి చేయాలని సీఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ యోగేష్, ఎలక్ట్రికల్ ఏఈ ప్రదీప్ కుమార్, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, పోలీస్ శాఖ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, వినాయక మండపాల సభ్యులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ




సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న మాజీ ఎంపీటీసీ జోగు రమేష్

**తలకొండపల్లి ఆగస్టు 18 ,ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో సోమవారం నాడు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. తలకొండపల్లి గ్రామానికి చెందిన శ్రీవల్ల అంజలికి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును, పడకల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుర్రంపల్లి రాములు కు మంజూరైన 36వేల రూపాయల చెక్కును వారు అందజేశారు. ఇటీవల వారు అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం కోసం ఖర్చు చేయడంతో వారికి మంజూరైన చెక్కులను అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఎంతోమంది నిరుపేదలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎంఆర్ ఎఫ్ కింద చెక్కులు మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పడకల్ మాజీ ఎంపిటీసీ జోగు రమేష్, నాయకులు జో రామచంద్రయ్య బాలరాజ్ చెన్నయ్య తిరుపతి గౌడ్, బురుగళ్ళ నరసింహ, బండగల రమేష్, దాసరి అంజయ్య, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవంచ నరసింహా రాజు రెడ్డి, నాయకులు అజీమ్ రవీందర్ బోల యాదగిరి మల్లేష్ సురేష్ అస్వప్రాల శీను యాదగిరి గణేష్ తదితరులున్నారు.

## కట్ట మైసమ్మ, గంగమ్మ తల్లులకు ఘనంగా పూజలు

### -అందర్నీ చల్లంగా చూడు తల్లి : పల్లె ఆనంద్ కుమార్



**కేశంపేట ఆగస్టు 18 ప్రభాతవార్త**
సమృద్ధిగా పంటలు పండి పిల్లా పాపలు చల్లగా ఉండేలా దీవించమని సోమవారం కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డి పల్లి గ్రామ పెద్ద చెరువు నిండి అలుగు పారుతుండడంతో కట్ట మైసమ్మ , గంగమ్మ తల్లులకు గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పల్లె ఆనంద్ కుమార్. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ వరుసగా నాలుగు సార్లు చెరువు నిండి అలుగు పారుతుండడంతో గ్రామస్తుల ఆనందాలు వెల్లి విరిసాయని ప్రతి సంవత్సరం ఇదే విధంగా సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువు నిండి పాడిపంటలతో సుఖ సంతోషాలతో గ్రామ ప్రజలు జీవనం కొనసాగించే విధంగా చూడాలని దేవతలను వేడుకున్నట్లు పల్లె ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పామ్ శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజు, మాజీ డిప్యూటీ సర్పంచులు సూరం శ్రీనివాస్, పెబ్బే శివకుమార్, కుమ్మరి సత్యనారాయణ, గోవర్ధన్ రెడ్డి, శ్యాం కుమార్, ఏర్పుల లింగం ముదిరాజ్, ఇటమోని బాలరాజ్, మంద వెంకటయ్య, రామోజీ, సూరం శేఖర్, బుర్రి మల్లేష్ గౌడ్, కుమ్మరి కరుణాకర్, ఎ శీను, వట్టెల శ్రీశైలం, పల్లె యాదయ్య, ఏర్పుల లింగం, శంకరయ్య, అంజయ్య, జంగయ్య, వరుణ్ గౌడ్, డీజే మల్లేష్, మల్లయ్య, రామస్వామి,శ్రీశైలం, గ్రామస్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిసి కమిషన్ చైర్మన్‌ను కలిసిన ముదిరాజ్ నాయకులు




బిసి కమిషన్ చైర్మేన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ నాయకులు

**కొడంగల్,అగష్టు 18ప్రభాతవార్త**
బీసీ డీ గ్రూపు నుండి బీసీ ఏ గ్రూపులోకి మార్చాలని జీఓ 15 అమలు చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు వారు సోమవారం బీసీ కమీషన్ చైర్మేన్ నిరంజన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజ్‌లు అన్ని కులాల కన్న అత్యధిక జనాభా ఉండి ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ముదిరాజ్‌లకు సానుకూలంగా ఉన్నారని ప్రత్యేక చొరవ తీసుకొని కమీషన్ రిపోర్ట్ ప్రభుత్వానికి ఇస్తే ప్రభుత్వం బీసీ డీ నుండి బీసీఏ గ్రూపులోకి మార్చడానికి సిద్దంగా ఉందని కమీషన్ ముందు ముదిరాజ్ నాయకులు విన్నవించారు.ఈ కార్యక్రమంలో బీసీ కమీషన్ చైర్మేన్ నిరంజన్,బీసీ కమీషన్ మెంబర్ రాపోలు జయప్రకాష్,కొడంగల్ నియోజకవర్గ ముదిరాజ్ నాయకులు వేణుగోపాల్,మెర్గు వెంకటయ్య, నర్సప్ప, బాలయ్య, సత్యపాల్,వెంకటయ్య,పొల్కంపల్లి మధుసుదన్,హన్మంతు,పకీరప్ప పాల్గొన్నారు.

## పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**కొడంగల్ రూరల్, ఆగస్టు 18 (ప్రభాతవార్త:** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ హైస్కూల్‌లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలతో ఆకట్టుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యకమ్రాల్లో పాల్గొన్న విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నరేశ్‌రాజ్, వ్యవస్థాపకులు వెంకటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారిపై .. ప్లాస్టిక్ వ్యర్థాల పారబోత

### పట్టించుకోకుంటే.. పరీషానే



నందిగామ పాద జాతీయ రహదారిపై పారబోసిన ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు.

**నందిగామ ఆగస్టు 18 ప్రభాతవార్త**
అసలే జల వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు ఇష్టానుసారంగా ప్లాస్టిక్ వ్యర్థాలను పారబోయడంతో సరికొత్త సమస్యగా దాపరించింది. మానవ మనుగడకే ప్రశ్నార్థకంగా మారిన ఈ ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాల్సిన అవసరం ఉంది. నందిగామ మండల కేంద్రంలో ఉన్న పాత జాతీయ రహదారిపై ప్లాస్టిక్ వ్యర్థాలను పారబోశారు. నందిగామలో కొందరు చికెన్, మటన్ మాంసపు పదార్థాలను తీసిన వ్యర్థ పదార్థాలను, పాసిన ఆహార పదార్థాలను మూటగటి కల్వర్టుల వద్ద , వంతెనల వద్ద పడేసి వెళ్తున్నారు. ఈ వ్యర్థాలలో వచ్చిపోయే బాటసారిలకు, వాహనదారులు దుర్వాసనతో ఇబ్బందులు ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వ్యర్థాలను పారబోసే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చంద్ర శేఖర్ నాయి

**నందిగామ ఆగస్టు ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నందిగామ మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు జరుపుల చంద్రశేఖర్ నాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూమి, బుట్టలేని నాయి బ్రాహ్మణులు కేవలం కుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన, వెనుకబడిన నాయి బ్రాహ్మణులు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ లో ఏర్పాటు చేయబోయే నామినేటెడ్ పదవుల్లో నాయి బ్రాహ్మణులకు అవకాశాలు కల్పించాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నాయి బ్రాహ్మణులకు న్యాయం జరుగుతుందనే భరోసా, విశ్వాసంతో ఉన్నామన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి



విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన నరేందర్ రెడ్డి

**షాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా మౌలిక వసతులు ఉన్నప్పుడే వారు విద్యలో రాణించగలరని పాఠశాల ప్రధానోపాధ్యాయు లు మల్లేష్ గౌడ్ అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని ఎల్గొండగూడ గ్రామ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు గ్రామస్తుడు నరేందర్ రెడ్డి నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, ఎరేజర్, స్కేల్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా రాణించాలని సూచిం చారు. విద్యార్థులకు అనుగుణంగా పాఠశాలల్లో మోలిక వసతులు ఉన్నప్పుడే వారు విద్యతో పాటు ఇతర రంగాల్లో రాణించి, ఈ పోటీ ప్రపంచంలో ముందు ఉండగలరని తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకారం అందించాలన్నారు. ఎల్గొండగూడ గ్రామ ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన వసతులు కల్పించేందుకు తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు ఉన్నారు.